మురిసిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దిన వేడుకకు గుర్తుగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మహనీయుల త్యాగాలకు.. రాజ్యాంగ స్ఫూర్తికి చిహ్నంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో.. పార్టీ ఆఫీసుల్లో.. విద్యా సంస్థల్లో స్వేచ్ఛగా ఎగిరింది. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా రిపబ్లిక్‌ డే వేడుకలు ఘనంగా జరిగాయి.



ప్రొద్దుటూరులో వంద అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ పతాకం



పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

పసిడిపురిలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా రెపరెపలు

ప్రొద్దుటూరు : పసిడిపురిగా ప్రఖ్యాతి గాంచిన ప్రొద్దుటూరు పట్టణం పుటపర్తి సర్కిల్‌లో వంద అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, జెండా వందనం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వంద అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచించిన మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లక్ష్మీదేవి, వైస్‌ చైర్మన్‌ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లును ఆయన అభినందించారు. మున్సిపల్‌ కౌన్సిలర్లు, కోఆప్షన్‌ సభ్యులు, జెడ్పీ వైస్‌ చైర్మన్‌ జేష్టాది శారద, ఎంపీపీ శేఖర్‌ యాదవ్‌, ఆప్కాబ్‌ చైర్‌పర్సన్‌ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌ జింకా విజయలక్ష్మి, టీటీడీ పాలకమండలి సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్‌ పాల్గొన్నారు.

మున్సిపల్‌ కార్యాలయంలో...

మున్సిపల్‌ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ఆవిష్కరించారు. గాంధీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

- కల్లూరు గ్రామంలో సచివాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో సర్పంచ్‌ వల్లూరు శివలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు
- స్థానిక గీతాశ్రమంలోని నారాయణ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆర్‌ఐ నజీర్‌ అహ్మద్‌ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు బ్లడ్‌ డొనేట్‌ గ్రూప్‌ ఫౌండేషన్‌ వారు విజయకుమార్‌సర్కిల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రొద్దుటూరు కల్చరల్‌ :

- స్థానిక శ్రీరాముల పేటలోని ప్రెస్‌క్లబ్‌లో గణతంత్రదినోత్సవ వేడుకల్లో 1టౌన్‌ సీఐ రాజారెడ్డి, 2టౌన్‌ సీఐ ఇబ్రహీం, ట్రాఫిక్‌ సీఐ యుగంధర్‌ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు మంజునాథరెడ్డి, భాస్కర్‌, రెడ్డి సురేష్‌, వివిధ ప్రింట్‌, ఎల్రక్టానిక్‌ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.
- తపాలా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పోస్టల్‌ సూపరింటెంట్‌ కేపీ రవిబాబు, పోస్టుమాస్టర్‌ సుబ్బరాయుడు, అసిస్టెంట్‌ సూపరింటెంట్‌లు పాల్గొన్నారు. మండలపరిధి కొత్తపల్లె పంచాయతీ కార్యాలయంలో జెండాను సర్పంచ్‌ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆవిష్కరించారు. గ్రీన్‌ అంబాసిడర్లు, శానిటేషన్‌ సిబ్బందికి కొబ్బరి నూనె, సబ్బులు అందించారు.
- స్థానిక వైఎస్సార్‌ ఇంజనీరింగ్‌ కాలేజ్‌ ఆఫ్‌ యోగివేమన యూనివర్సిటీ వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇన్‌ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ సి.నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

ప్రొద్దుటూరు క్రైం :

- ఎందరో అమర వీరుల త్యాగ ఫలితమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్ర ఫలాలని సెకండ్‌ అడిషనల్‌ డిస్ట్రిక్ట్‌ జడ్జి జీఎస్‌ రమేష్‌కుమార్‌ తెలిపారు. కోర్టు కాంప్లెక్స్‌లో గణతంత్రదినోత్సవం సందర్భంగా జడ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీనియర్‌ సివిల్‌ జడ్జి జి శివప్రసాద్‌యాదవ్‌, ప్రిన్సిపల్‌ జూనియర్‌ జడ్జి రత్నప్రసాద్‌, మొదటి అదనపు మెజిస్ట్రేట్‌ హారిక, రెండవ అదనపు మెజిస్ట్రేట్‌ ఎం అనిల్‌కుమార్‌నాయక్‌, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.
- డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ ప్రేరణకుమార్‌ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, యుగంధర్‌, ఎస్‌ఐలు పాల్గొన్నారు. జిల్లా ఆస్పత్రిలో మెడికల్‌ సూపరింటెండెంట్‌ ఆనంద్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్టీఓ కార్యాలయ ఆవరణంలో ఆర్టీఓ సుశీల జాతీయ జెండాను ఎగిరేశారు. సబ్‌జైల్‌లో ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి కె రత్నకుమార్‌ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అందరూ సత్‌ప్రవర్తనతో మెలగాలని ఖైదీలకు సూచించారు.

రాజుపాళెం : మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్‌ కార్యాలయాల్లో వద్ద ఎంపీడీఓ సయ్యదున్నీసా, తహసీల్దార్‌ ఇందిరారాణి, గోపాయపల్లెలో జెడ్పీటీసీ సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి, సర్పంచ్‌ జీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజగోపాల్‌, పీహెచ్‌సీలో వైద్యురాలు మంజుల, ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

మైదుకూరు : అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక జూనియర్‌ సివిల్‌ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎస్‌.ఖాజామొయినుద్దీన్‌ జాతీయ జెండాను ఎగురవేశారు. బార్‌ అసోసియేషన్‌ అధ్యక్ష, కార్యదర్శులు రవిశేఖర్‌, ఏవీ రమణ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపోలో డీఎం రామకృష్ణ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ లక్ష్మీప్రసన్న జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులతో జాతీయ నాయకులు, స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణ వేయించారు.

చాపాడులో..

చాపాడు : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్‌ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు తెలిదేల లక్ష్మయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌ నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షురాళ్లు శుభ కరుణమ్మ, సుందరమ్మ, ఎంఈఓ రవిశంకర్‌, జెడ్పీటీసీ రాజి భర్త జేష్టాది శాంతరాజు, ఉపాధి ఏపీఓ పద్మారాణి తదితరులు పాల్గొన్నారు. అన్ని గ్రామ సచివాలయాల వద్ద వేడుకలు నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

- మండలంలోని పల్లవోలు వద్ద సీబీఐటీ ఇంజనీరింగ్‌ కాలేజీ వద్ద ఉన్న ఇంటర్నేషనల్‌ ఢిల్లీ పబ్లిక్‌ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్‌ లోహిత్‌రెడ్డి, ప్రెసిడెంటు డాక్టర్‌ వి.జయచంద్రారెడ్డిలు జాతీయ జెండా ఎగుర వేశారు.

దువ్వూరు : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దువ్వూరులోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో త్రివర్ణ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్‌ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సీ.వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఎంఈఓ పుల్లయ్యలు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని సచివాలయాల్లో జెండాను ఎగురవేశారు.

బద్వేలులో గణతంత్ర వేడుకలు

బద్వేలు అర్బన్‌ : 74వ గణతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేల్‌ పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. మునిసిపల్‌ కార్యాలయంతోపాటు పలు చోట్ల ఎమ్మెల్యే డా. సుధ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్‌ చైర్మన్‌ వాకమళ్ళ రాజగోపాల్‌ రెడ్డి, సగర కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌ గానుగపెంట రమణమ్మ, మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

- స్థానిక రెవెన్యూ డివిజన్‌ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీఓ ఆకులవెంకటరమణ అంబేడ్కర్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే జూనియర్‌ సివిల్‌ కోర్టు వద్ద సీనియర్‌ సివిల్‌ జడ్జి ఎస్‌.సరస్వతి జాతీయ జెండాను ఎగురవేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇలాంటి గొప్పకార్యంలో యువత ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్‌ సుధ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్‌ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులు రక్తదానం చేశారు.

గోపవరం : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు గౌరవ వందనం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు విద్యాసాగర్‌, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హరినారాయణ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ చెన్నయ్య, బద్వేలు రూరల్‌ పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రశేఖర్‌ జాతీయ జెండాను ఎగురవేశారు.

కలసపాడు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ నాగమురళి, మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో సైనికాధికారి కె.వెంకటరామిరెడ్డి, సెయింట్‌ ఆంటోనీస్‌ పాఠశాలలో విదేశీయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

కాశినాయన : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం గణతంత్ర వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ ముజఫర్‌ రహీమ్‌, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామచంద్రుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.

బద్వేలు : గణతంత్ర ఫలాలు సామాన్యులకు చేరినప్పుడే నిజమైన స్వాతంత్య్రమని పోరుమామిళ్ల జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్‌ పేర్కొన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీలోని మహబూబ్‌ నగర్‌ ప్రాథమిక పాఠశాలలో ఆయన పతాక ఆవిష్కరణ చేశారు.

పోరుమామిళ్ల : గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ హరిప్రసాద్‌, ఫారెస్టు కార్యాలయంలో మల్లెపల్లె సెక్షన్‌ ఆఫీసర్‌ కృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నూర్జహాన్‌, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ నరేష్‌, తిరుపతిరెడ్డి నగర్‌లో సీపీఐ నాయకులు మస్తాన్‌ జాతీయ జండా ఎగురవేశారు.

బి.కోడూరు : మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జెండా వందనం చేసి పిల్లలకు, వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు.

అట్లూరు : 74వ గణతంత్ర వేడుకలు గురువారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీవాణి, ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి జెండా వందనం చేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుజాతమ్మ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ విలియంరాజు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్పెషలాఫీసర్‌ పనిశ్రీ జెండా వందనం చేశారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సెకండ్‌ అడిషనల్‌ డిస్ట్రిక్ట్‌ జడ్జి జీఎస్‌ రమేష్‌కుమార్‌



కల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



కొబ్బరినూనె, సబ్బులు అందచేస్తున్న శివచంద్రారెడ్డి



రాజుపాళెం : తహసీల్దార్‌ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్‌ ఇందిరారాణి



మైదుకూరులో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్‌



చాపాడులో వేషధారణలతో ఆకట్టుకున్న ఐడీపీఎస్‌ విద్యార్థులు



పోరుమామిళ్ల : తల్లులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు



కలసపాడు: అక్షరభ్యాసం చేయిస్తున్న హెచ్‌ఎం ప్రభావతి పాల్గొన్న విదేశీయులు



బద్వేల్‌ అర్బన్‌: మున్సిపల్‌ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్‌ సుధ



గోపవరం: బద్వేలు రూరల్‌ పోలీసుస్టేషన్‌లో..



దువ్వూరులో జెండా వందనం స్తున్న ఎంపీపీ, అధికారులు

క్లుప్తంగా

ఫేస్‌ రికగ్నైజ్డ్‌ యాప్‌ను రద్దు చేయాలి

ప్రొద్దుటూరు : ప్రభుత్వం ఫేస్‌ రికగ్నైజ్డ్‌ యాప్‌ను మున్సిపల్‌ పారిశుధ్య, ఇంజినీరింగ్‌ కార్మికులకు రద్దు చేయాలని ఏపీ మున్సిపల్‌ వర్కర్స్‌ యూనియన్‌ (ఏఐటీయూసీ) కార్యదర్శి రూబెన్‌ తెలిపారు. గురువారం మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి నిరసన తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న మున్సిపల్‌ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యూనియన్‌ నాయకులు నిర్మల, కుమారి, సురేష్‌, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రొద్దుటూరు : వేమన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పద్యపఠన పోటీల్లో విజేతలైన జీవీ యతీశ్వర్‌, ఒంటేరు ప్రతీష్‌రెడ్డిలకు గురువారం సమితి కార్యాలయంలో సమితి గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ నాటి సమాజ స్థితిగతులను వడపోసిన వేమన చెప్పిన పద్యాలు నేటి సమాజ జీవన స్థితిగతులకు అద్దంపట్టడం ఆశ్చర్యమన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్‌ కొండయ్య, గజ్జల వెంకటేశ్వరరెడ్డి, కంచర్ల విజయమోహన్‌రెడ్డి, సమితి కార్యవర్గ సభ్యులు వెంకట్రామిరెడ్డి, మురళి, సాయికుమార్‌, మధు, ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళి



బి.మఠంలో అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఉద్యోగులు, కమిటీ సభ్యులు

బ్రహ్మంగారిమఠం : స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం సమీపంలోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి విగ్రహ సాధన కమిటీ సభ్యులు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గొల్లపల్లె ప్రకాష్‌రావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కె.చంద్రశేఖర్‌, కమిటీ సభ్యులు రవిబాబు, పిటర్‌, ఓబులేసు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్‌ రాజేష్‌కుమార్‌

చాపాడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్‌ రాజేష్‌కుమార్‌ ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద జిల్లా వైద్యాధికారి నాగరాజు ఉత్తమ వైద్యాధికారులను సత్కరించారు.

నేడు వైద్యశిబిరం

బి.కోడూరు : మండలంలోని పాపనపల్లె గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్‌ కాన్సెప్ట్‌ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ఉదయ్‌కిరణ్‌ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటల నుంచి గ్రామ సచివాలయం వద్ద, 2 గంటల నుంచి గృహ సందర్శనలో భాగంగా దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు చిరుధాన్యాల సాగుపై అవగాహన

గోపవరం : మండలంలోని రాచాయపేట రైతుభరోసా కేంద్రంలో చిరుధాన్యాల సాగు – ఉపయోగాలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ కమిషనరేట్‌ నుంచి రమేష్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు హాజరై చిరుధాన్యాల సాగుపై ఉపయోగాలు, లాభల గురించి తెలుసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

రాజుపాళెం : మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు పాలూరు ఇంద్రసేనారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరవుతారని, ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు తిమ్మారెడ్డిపల్లెలో..

బద్వేలు: పోరుమామిళ్ల మండలంలోని తిమ్మారెడ్డిపల్లెలో శుక్రవారం బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్‌ దాసరి సుధ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నూర్జహాన్‌ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ పరిధిలోని తోకలపల్లెలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించడంతో పాటు సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

సీతారాముల కల్యాణం

వల్లూరు : మండలంలోని ఇసుకపల్లెలో వెలసిన శ్రీ సీతారామ ఆలయంలో ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించారు.

ఘనంగా వసంతపంచమి వేడుకలు

ప్రొద్దుటూరు కల్చరల్‌ : పట్టణంలో గురువారం సరస్వతీమాత వసంతపంచమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం, సరస్వతీహోమం చేయించారు. పిల్లలకు సరస్వతీ మాత అనుగ్రహం ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పట్టణంలోని పలు పాఠశాలలో సరస్వతీదేవికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక వైఎంఆర్‌ కాలనీలోని సరస్వతీదేవి ఆలయంలో సరస్వతీ హోమం చేశారు. 120 పైగా చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్‌ ధార్మిక ప్రసంగీకుడు పసుపులేటి శంకర్‌ శ్రీ సరస్వతీ వైభవం –సనాతన ధర్మం అనే అంశంపై ప్రసంగం చేశారు.



అక్షరాభాస్యంలో చిన్నారులు

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి



ప్రత్యేక హోదా ఇవ్వాలని నినాదాలు చేస్తున్న యువజన సంఘాల నాయకులు

మైదుకూరు : ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర గురువారం మైదుకూరుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్‌, ఏఐఎస్‌ఎఫ్‌ కార్యదర్శి శివారెడ్డి, ఏఐవైఎఫ్‌ లెనిన్‌బాబు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్నలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి 5 కాదు పదేళ్ల ప్రత్యేక హోదా ఇవ్వాలని తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి సాక్షిగా మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసగించారన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బుద్ధి తెచ్చుకుని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌, వలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.అశోక్‌, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నాయక్‌, ఉపాధ్యక్షులు సునీల్‌, డీవైఎఫ్‌ఐ అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్‌, చిన్ని, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మైదుకూరు అధికారులకు ప్రశంసాపత్రాలు

మైదుకూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మైదుకూరుకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ విధి నిర్వహణకు గాను ప్రశంసాపత్రాలను అందుకున్నారు. మైదుకూరు విద్యుత్‌ డివిజన్‌ ఈఈ జీవీ రామిరెడ్డి, అర్బన్‌ సీఐ బీవీ చలపతి, తహసీల్దార్‌ మధుసూదన్‌రెడ్డి, మెప్మా సీఓ సుబ్బరాయుడు, అన్నమయ్య జిల్లా ఫింగర్‌ ప్రింట్స్‌ ఎస్‌ఐ వినీల ప్రశంసా పత్రాలను అందుకున్నవారిలో ఉన్నారు.

• ప్రతిభకు పురస్కారం

వైఎస్సార్‌ కడప జిల్లా కేంద్రంలోని పోలీస్‌ పరేడ్‌ మైదానంలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో ప్రతిభ చూపిన అధికారులకు కలెక్టర్‌ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బురాజన్‌ ప్రశంసాపత్రాలు అందజేశారు. విధి నిర్వహణలో అధికారుల సేవలను గుర్తించి వారికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



రాముడు, మునిసిపల్‌ కమిషనర్‌, మైదుకూరు



వెంకటరమణయ్య, కమిషనర్‌, ప్రొద్దుటూరు



ఇబ్రహీం, సీఐ, ప్రొద్దుటూరు



చలపతి, అర్బన్‌ సీఐ , మైదుకూరు

హామీలను నెరవేర్చాలి

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌: ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి డిమాండ్‌ చేశారు. కేంద్రం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించి ఆదుకోవాలన్నారు.

శ్రీసుధాకర్‌ టైల్స్‌ స్టూడియో ప్రారంభం



పూజా కార్యక్రమంలో భూమిరెడ్డి శివరామిరెడ్డి

ప్రొద్దుటూరు : పట్టణంలోని టూటౌన్‌ బైపాస్‌ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసుధాకర్‌ టైల్స్‌ స్టూడియోను గురువారం షోరూం యజమాని భూమిరెడ్డి శివరామిరెడ్డి, ఆయన సతీమణి భూమిరెడ్డి శారద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ సుధాకర్‌ ఏజెన్సీస్‌ ద్వారా తమకు 28 ఏళ్ల వ్యాపార అనుభవం ఉందని, నేడు కొత్తగా మరో టైల్స్‌ షోరూంను ఏర్పాటు చేశామన్నారు. భూమిరెడ్డి సందీప్‌, భూమిరెడ్డి గౌతమ్‌, ప్రముఖులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి సన్మానం

బద్వేలు : తమ పదవీకాలాన్ని సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి పొడిగించిన సందర్భంగా సగర కార్పొరేషన్‌ రాష్ట్ర చైర్మన్‌ గానుగపెంట రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బంగారు శీనయ్య దంపతులు గురువారం ఆ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని సన్మానించారు. ఆయనతో పాటు యువ నాయకులు ఆదిత్యారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్‌ చైర్మన్‌ కల్లూరు రమణారెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టించేవారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు.



ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌ దాసరి సుధలకు రమణమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక సేవకు ప్రశంసలు



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున శివశంకర్‌

మైదుకూరు : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం, పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడం, అనాథలకు ఆహారాన్ని అందించడం ఇలా.. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మైదుకూరుకు చెందిన వాగ్దాడం శివశంకర్‌కు ఇండియన్‌ రెడ్‌క్రాస్‌ సొసైటీ ప్రశంసాపత్రాన్ని అందజేసింది. మైదుకూరు కేంద్రంగా శివశంకర్‌ అమ్మ సేవా సమితి పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు సంస్థలు శివశంకర్‌ సేవను గుర్తించి అభినందిస్తూ సత్కరించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండియన్‌ రెడ్‌ క్రాస్‌ సొసైటీ ఆయన సేవలను గుర్తించింది. కడపలోని సొసైటీ కార్యాలయంలో గురువారం సొసైటీ ప్రత్యేక అధికారి, యువజన సర్వీసుల అధికారి సాయిగ్రేస్‌ గురువారం శివశంకర్‌ను అభినందిస్తూ గవర్నర్‌ విశ్వభూషణ్‌ హరిచందన్‌ సంతకం చేసిన ప్రశంసాపత్రాన్ని శివశంకర్‌కు అందించారు.